# రాజయోగి అంటే త్రిస్మృతి స్వరూపులు......26-12-79

ఈరోజు బాప్‌దాదా తిలకధారి పిల్లలను చూస్తున్నారు. ప్రతీ ఒక్కరి మస్తకంపై రాజయోగి అనగా స్మృతి భవ అనే తిలకం మరియు దాంతోపాటు విశ్వరాజ్యాధికారం యొక్క రాజ్య తిలకం ఉన్నాయి. రాజయోగి తిలకం మరియు రాజ్యతిలకం రెండింటినీ చూస్తున్నారు. మీరందరూ కూడా మీ యొక్క రెండు తిలకాలను సదా చూసుకుంటూ ఉంటున్నారా? బాప్‌దాదా అందరి మస్తకంపై విశేషంగా రాజయోగి తిలకం యొక్క విశేషతను చూస్తున్నారు. విశేషతను చూస్తూ ఏమి తేడాను చూశారు? కొంతమంది రాజయోగుల మస్తకంపై మూడు బిందువుల తిలకం ఉంది. కొంతమంది మస్తకంపై రెండు బిందువుల తిలకం ఉంది. కొంతమంది మస్తకంపై ఒకే బిందువు యొక్క తిలకం ఉంది. వాస్తవానికి జ్ఞానసాగరుడు అయిన బాబా ద్వారా విశేషంగా మూడు స్మృతుల యొక్క మూడు బిందువుల తిలకం ఇచ్చారు. ఆ మూడు స్మృతులకు స్మృతిచిహ్న రూపంగా త్రిశూలాన్ని చూపించారు.

ఈ మూడు స్మృతులు :- 1. స్వ స్మృతి 2. బాబా స్మృతి 3. డ్రామా జ్ఞానం యొక్క స్మృతి. విశేషంగా ఈ మూడు స్మృతులలోనే మొత్తం జ్ఞానం యొక్క విస్తారం నిండి ఉంది. జ్ఞానమనే వృక్షానికి ఈ మూడు స్మృతులు. ముందు బీజం వేస్తారు, ఆ బీజం ద్వారా మొదట రెండు ఆకులు వస్తాయి ఆ తర్వాత వృక్షం యొక్క విస్తారం వస్తుంది. అలాగే ముఖ్య విషయం బీజరూపీ అయిన బాబా స్మృతి ఆ తర్వాత వచ్చే రెండు ఆకులు అనగా ఆత్మ యొక్క పూర్తిజ్ఞానం మరియు డ్రామా యొక్క స్పష్టజ్ఞానం. ఈ మూడు స్మృతులను ధారణ చేసేవారు స్మృతి భవ! అనే వరదానిగా అవుతారు. ఈ మూడు స్మృతుల ఆధారంగానే మాయాజీత్‌గా, జగత్‌జీత్‌గా అయిపోతారు. ఈ మూడు స్మృతులకు సంగమయుగంలో విశేషత ఉంది అందువలనే రాజయోగీ తిలకం మూడు బిందువుల రూపంలో ప్రతీ ఒక్కరి మస్తకంలో మెరుస్తూ ఉంది. త్రిశూలంలో ఒక కోణం లేకపోతే దానిని యథార్థ శస్త్రం అని అనరు.

సంపూర్ణ విజయానికి గుర్తు - మూడు బిందువులు అనగా త్రిస్మృతి స్వరూపం. కానీ ఏమి జరుగుతుంది? ఒకే సమయంలో మూడు స్మృతులు వెనువెంట మరియు స్పష్టంగా ఉండటంలో తేడా వస్తుంది. ఒకసారి ఒక స్మృతి, ఒకసారి రెండు, ఒకసారి మూడు ఉంటున్నాయి. అందువలన చెప్పాను కదా! కొంతమంది రెండు బిందువుల తిలకధారిగా ఉన్నారని. చాలా మంచి మంచి పిల్లలని కూడా చూశారు. వారు నిరంతరం మూడు స్మృతుల తిలకధారిగా ఉన్నారు, చెరగని తిలకధారిగా ఉన్నారు అంటే వారి తిలకాన్ని ఎవరూ చెరపలేరు. ఎప్పుడైతే స్మృతి స్వరూపంగా అవుతారో అప్పుడు ఎవరూ చెరపలేని తిలకధారిగా అవుతారు. లేకపోతే మాటి మాటికి తిలకం పెట్టుకోవలసి ఉంటుంది. ఇప్పుడిప్పుడే చెరిగిపోతుంది, మరలా ఇప్పుడిప్పుడే పెట్టుకుంటున్నారు. కానీ సంగమయుగీ రాజయోగీలు నిరంతర అవినాశీ తిలకధారిగా ఉండాలి. మాయ అవినాశీని వినాశిగా చేయకూడదు. రోజూ అమృతవేళ ఈ మూడు స్మృతుల యొక్క అవినాశీ తిలకాన్ని పరిశీలించుకోండి. అప్పుడు రోజంతటిలో మాయకి ఆ తిలకాన్ని చెరిపే ధైర్యం ఉండదు. త్రిస్మృతి స్వరూపులుగా అవ్వటం అంటే సర్వ సమర్థ స్వరూపంగా అవ్వటం. ఇది సమర్థతిలకం. సమర్థుల ముందు మాయ యొక్క వ్యర్థ రూపాలన్నీ సమాప్తం అయిపోతాయి. మాయ యొక్క ఐదు రూపాలు ఐదు దాసీల రూపంగా అయిపోతాయి. పరివర్తనా రూపం కనిపిస్తుంది.


Created by Universal Document Converter

వికారాల యొక్క పరివర్తనారూపం:

కామ వికారం శుభ కామన రూపంలో మీ పురుషార్థంలో సహయోగి రూపంగా అయిపోతుంది. కామ రూపంలో యుద్ధం చేసేది శుభ కామనా రూపంలో విశ్వ సేవాధారిగా అయిపోతుంది. శత్రువుకి బదులు మిత్రునిగా అయిపోతుంది. క్రోధం అగ్ని రూపంలో ఈశ్వరీయ సంపదని కాల్చేస్తుంది, ఆవేశం రూపంలో వచ్చి అందరినీ స్మృహ తప్పిపోయేలా చేస్తుంది. అలాంటి క్రోధ వికారం పరివర్తన అయిపోయి ఆత్మిక నషా లేదా ఆత్మిక సంతోషం రూపంలో స్మృహ తప్పినవారికి స్మృహనిచ్చేదిగా అయిపోతుంది. క్రోధ వికారము సహనశక్తి రూపంలోకి పరివర్తన అయిపోయి మీకు ఒక శస్త్రంవలె పనికొస్తుంది. ఎప్పుడైతే క్రోధం సహన శక్తి యొక్క శస్త్రంగా అయిపోతుందో అప్పుడు శస్త్రాలు సదా శస్త్రధారి సేవార్థమే ఉంటాయి. క్రోధాగ్ని యోగాగ్నిగా పరివర్తన అయిపోయి మనల్ని కాల్చకుండా పాపాలను కాల్చుతుంది. అదేవిధంగా లోభ వికారం నిమిత్త రూపంలోకి, అనాసక్త వృత్తి యొక్క స్వరూపంలోకి, అతీత స్థితి యొక్క స్వరూపంలోకి, బేహద్ వైరాగ్యవృత్తి యొక్క రూపంలోకి పరివర్తన అయిపోతుంది. లోభం సమాప్తి అయిపోయి కావాలి కావాలి అనటానికి బదులు ఇచ్ఛా మాత్రం అవిద్యా స్వరూపంగా అయిపోతారు. కావాలి అని అనరు, లోభాన్ని ఇక వెళ్ళు అని అంటారు. తీసుకోవాలి తీసుకోవాలి అనరు, ఇవ్వాలి ఇవ్వాలి అనే దానిలోకి పరివర్తన అయిపోతుంది. అదే లోభం; అనాసక్త వృత్తిలోకి ఇచ్చేటటువంటి దాత స్వరూపం యొక్క స్మృతి స్వరూపంలోకి పరివర్తన అయిపోతుంది. అలాగే మోహవికారం యుద్ధం చేయటానికి బదులు స్నేహ స్వరూపంలోకి పరివర్తన అయిపోయి బాబా స్మృతిలో మరియు సేవలో విశేష తోడుగా అవుతుంది. స్నేహం అనేది స్మృతి మరియు సేవలో సఫలతకి విశేష సాధనంగా అయిపోతుంది. అలాగే అహంకారం అనే వికారం దేహాభిమానం నుండి పరివర్తన అయిపోయి స్వ అభిమానిగా అయిపోతుంది. స్వ అభిమానం వృద్ధి కళకి సాధనం. దేహాభిమానం పడిపోయే కళకి సాధనం. దేహాభిమానం పరివర్తన అయిపోయి స్వ అభిమానం యొక్క రూపంలోకి స్మృతి స్వరూపంగా అవ్వటంలో సాధనంగా అవుతుంది. ఈవిధంగా ఈ వికారాలు అనగా విరాధ రూపధారులందరు సేవలో మీకు సహయోగులుగా, మీ శ్రేష్ఠ శక్తులుగా పరివర్తన అయిపోతాయి. ఇలా పరివర్తన చేసుకునే శక్తిని అనుభవం చేసుకుంటున్నారా? ఈ మూడు స్మృతుల ఆధారంగా ఈ అయిదింటినీ పరివర్తన చేయగలరు. కామ రూపంలో వచ్చేది శుభ భావనగా అయిపోవాలి అప్పుడే మాయాజీత్ జగత్ జీత్ అనే బిరుదులు లభిస్తాయి. విజయీలు శత్రువుల రూపాన్ని తప్పకుండా పరివర్తన చేస్తారు. రాజులుగా ఉన్నవి సాధారణ ప్రజలుగా అయిపోతాయి అప్పుడే విజయీలు అని అంటారు, మంత్రిగా ఉన్నవి సాధారణ వ్యక్తి అయిపోతాయి అప్పుడే విజయీలుగా పిలువబడతారు. మామూలుగా కూడా నియమం ఉంది – ఎవరు ఎవరిపై విజయం పొందుతారో వారిని బందీగా చేసుకుంటారు అంటే దాసీగా చేసుకుని ఉంచుకుంటారు. అదేవిధంగా మీరు కూడా పంచవికారాలపై విజయం పొందుతున్నారు. కానీ మీరు వీటిని బందీలుగా చేయకండి. బందీలుగా చేస్తే మరలా లోపల గెంతులేస్తాయి అందువలన వాటిని పరివర్తన చేసి సహయోగి స్వరూపంగా తయారుచేయండి. అప్పుడు అది సదా మీకు నమస్కరిస్తూ ఉంటాయి. విశ్వపరివర్తనకి ముందు స్వపరివర్తన చేసుకోండి. స్వపరివర్తన ద్వారా విశ్వపరివర్తన సహజంగా అయిపోతుంది. పరివర్తనా శక్తి సదా మీ వెంట ఉంచుకోండి. పరివర్తనా శక్తి యొక్క గొప్పదనం చాలా పెద్దది. అమృతవేళ నుండి రాత్రి వరకూ పరివర్తనాశక్తి ఎలా ఉపయోగించాలో తర్వాత చెప్తాను.


Created by Universal Document Converter

ఈవిధంగా రాజయోగీ తిలకధారులకు, భవిష్య రాజ్య తిలకధారులకు, సదా మస్తకంపై మూడు స్మృతుల యొక్క స్వరూపంలో సమర్థంగా ఉండేవారికి, మాయని కూడా శ్రేష్ఠ శక్తి రూపంలో సహయోగిగా తయారు చేసుకుని మాయాజీత్ జగత్‌జీత్‌లుగా పిలవబడేవారికి, సర్వశక్తులు యొక్క శస్త్రాలను తయారుచేసుకునే వారికి, సదా శస్త్రధారులకు, శ్రేష్ఠ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సిద్ధి స్వరూపంగా అయ్యేటందుకు విధి ఏకాగ్రత....28-12-79

బాబా తీవ్ర పురుషార్థులందరినీ చూస్తున్నారు. తీవ్ర పురుషార్థానికి సహజ విధి ఏమిటి? దాని ద్వారా సహజ సిద్ధిని పొందవచ్చు. అంటే సదా సిద్ధిస్వరూపంగా అవ్వవచ్చు. సంకల్పం, మాట, కర్మ సిద్ధించాలి దాని ద్వారా విశ్వం ముందు కూడా ప్రత్యక్షం అవుతారు. అటువంటి సహజ విధి ఏమిటి? విధి ఒకే మాట; ఆ ఒకే మాట ద్వారా సిద్ధి స్వరూపం అయిపోతాము. ఆ మాట సంకల్పం మరియు మాట కర్మ మూడింటికీ సంబంధించినది; ఆ ఒక్క మాట – ఏకాగ్రత. సంకల్పం సిద్ధి పొందకపోవటానికి కారణం ఏకాగ్రత యొక్క లోపం. ఏకాగ్రత తక్కువ అయిన కారణంగానే అలజడి వస్తుంది. ఎక్కడ ఏకాగ్రత ఉంటుందో అక్కడ స్వతహాగానే ఏకీరస స్థితి ఉంటుంది. ఎక్కడ ఏకాగ్రత ఉంటుందో అక్కడ సంకల్పం, మాట మరియు కర్మలో వ్యర్థం సమాప్తి అయిపోతుంది మరియు సమర్థ స్థితి వస్తుంది. సమర్థంగా ఉన్న కారణంగా అన్నింటిలోనూ సిద్ధి లభిస్తుంది. ఏకాగ్రత అంటే ఒకే శ్రేష్ఠ సంకల్పంలో సదా స్థితులవ్వటం. ఈ ఒక్క బీజరూపీ సంకల్పంలో మొత్తం వృక్షం యొక్క విస్తారం అంతా నిండి ఉంది. ఏకాగ్రతను పెంచుకోండి. అప్పుడు అన్నిరకాల అలజడులు సమాప్తి అయిపోతాయి. ఏకాగ్రత తనవైపు ఆకర్షితం కూడా చేసుకుంటుంది. ఏదైనా స్థూల వస్తువు కూడా అలజడికరమైనది అయితే అది ఇతరులను కూడా అలజడిలోకి తీసుకుని వస్తుంది కదా! (మధ్యమధ్యలో కరెంటు పోతుంది) ఎలాగైతే ఇక్కడ లైట్ అలజడి అవుతూ ఉంది కదా! ఒకసారి వెలుగుతూ ఒకసారి ఆరుతూ ఉంటే; ఇది ఏమిటని అందరి సంకల్పాలలో అలజడి వస్తుంది కదా! ఏకాగ్ర వస్తువు ఇతరులకి ఏకాగ్రతను అనుభవం చేయిస్తుంది. ఏకాగ్రత ఆధారంగానే ఏ వస్తువు ఎలాంటిదో అలా స్పష్టంగా కనిపిస్తుంది. అదేవిధంగా ఏకాగ్ర స్థితిలో స్థితులయ్యే వారు సదా స్వయాన్ని కూడా ఎవరో ఎలాంటివారో అలా స్పష్టంగా అనుభవం చేసుకోగలరు అప్పుడు ఎలా అవుతుంది? ఏమి అవుతుంది? అనే అలజడి సమాప్తి అయిపోతుంది. ఏదైనా వస్తువు స్పష్టంగా కనిపిస్తూ ఉంటే ఇది ఏమిటి? అనే ప్రశ్న రాదు, ఇది ఈ వస్తువు అని స్పష్టంగా తెలుస్తుంది. అలాగే ఏకాగ్రత ఆధారంగా స్వస్వరూపం లేదా బాబా యొక్క స్వరూపం సదా స్పష్టంగా ఉంటుంది. ఆత్మిక స్వరూపంలో ఎలా ఉండాలి? ఆత్మ స్వరూపం ఇదియా లేక అదియా? అనే అలజడి అంటే ప్రశ్నలు సమాప్తి అయిపోతాయి. ఎప్పుడైతే ప్రశ్నలు సమాప్తి అయిపోతాయో, అలజడి సమాప్తి అయిపోతుందో అప్పుడు ప్రతి సంకల్పం కూడా స్పష్టం అయిపోతుంది. ప్రతీ సంకల్పం, మాట మరియు కర్మ యొక్క ఆది మధ్య అంత్యాలు కూడా వర్తమాన కాలం స్పష్టంగా కనిపిస్తున్నట్లు కనిపిస్తాయి. సంకల్పరూపీ బీజం శక్తిశాలిగా ఉంటే ఫలదాయకంగా ఉంటుంది.


Created by Universal Document Converter